


www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శనివారం 2, ఆగస్టు 2025 పేజీలు: 04


# ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

పేద గర్భిణులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేసుకొని అనవసరంగా డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన ప్రసవాలు జరుగుచున్న విషయాన్ని గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గర్భిణుల ఈడిడి రిజిస్టరు, ప్రసవాల నమోదు రిజిస్టరు, రక్త పరీక్షల రిజిస్టరు ను పరిశీలించారు. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ఆశా కార్యకర్తతో మాట్లాడి ఆశా ద్వారా పిహెచ్సికి తీసుకొచ్చిన గర్భిణుల వివరాలు, వారికి చేయించిన ఎ.ఎన్.సి పరీక్షలు, ఎక్కడ ప్రసవాలు జరిగాయి వంటి విషయాలపై వివరాలు అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణుల ప్రసవాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్యులు అందుబాటులో ఉన్నారని అలాంటప్పుడు గర్భిణులు ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసవానికి వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవడం అనవసరం అనే విషయాన్ని గర్భిణులకు మిగతా 2లో..

# మున్సిపల్ బిల్డింగ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

2వ పేజీలో..



# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరుస్తోంది

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్టు 1:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పెబ్బేరులో నిర్వహించిన తెల్ల రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..



మిగతా 2లో..

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

(మొదటిపేజీ తరువాయి..)

వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గర్భిణికి సకాలంలో ఎఎన్‌సి చికిత్సలు చేయించడం, రక్త హీనత రాకుండా ఎప్పటికప్పుడు మందులు, పౌష్టికాహారం తీసుకోవడంపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసే విధంగా చూడాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు.ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, నిలువ నీరు ఉంచకుండా ప్రజలకు అవగాహన కల్పించా లని సూచించారు. ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదు అయితే వెంటనే సోర్స్ గుర్తించి తొలగించాలని సూచించారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో రక్త నమూనాలు తీసుకొని పరీక్షలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి జ్వరము, జలుబు, ఒళ్ళనొప్పుల తో వచ్చే రోగులకు అందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎవరికైన ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తె వెంటనే ఎలిజా పరీక్ష చేసేందుకు టి.హబ్‌కు పంపించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సాయినాథ్‌రెడ్డి, డా.పరిమళ తదితరులు ఉన్నారు.







# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తోంది

(మొదటిపేజీ తరువాయి..)

తెల్ల రేషన్ కార్డుల గురించి ప్రజలు 10 సంవత్సరాలు ఎదురు చూసారని కానీ గత పాలకులు ఇవ్వలేకపోయారని విమర్శించారు. పది సంవత్సరాల్లో వాళ్లే లబ్ధి పొందారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు పథకాల్లో కొంత సాంకేతిక సమస్య వల్ల కొంతమందికి లబ్ధి చేకూరడం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందన్నారు. పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులైన వారికి ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ళు మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ.5లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు రాని వారికి రెండవ దఫా మళ్ళీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని మహిళలకు 360కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను 21వేల కోట్లతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. వనపర్తి, పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు త్వరలో పూర్తి అవుతుందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేవిధంగా బాధ్యత తీసుకుంటానని అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో కొత్త గోదాము, ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దారు మురళి, మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం చేతికి కాళేశ్వరం నివేదిక

- ఈ నెల 4న కమిటీ మంత్రిమండలికి పూర్తి సారాంశ నివేదిక సమర్పణ
- ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి సమక్షంలో నివేదిక

హైదరాబాద్, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు1:

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి న్యాయ విచారణ కోసం నియమించిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ పాటిల్ , సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ నివేదికను ముఖ్యమంత్రి కి అందించారు. కమిషన్ నివేదికను అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది.ఈ కమిటీ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేస్తుంది. నీటి పారుదల శాఖ కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి, జీఏడీ కార్యదర్శి సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేయగా, ఈ కమిటీ కమిషన్ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈ నెల 4న రాష్ట్ర మంత్రిమండలికి సమర్పించనుంది.

# చర్చకు రండి: మంత్రి పొన్నం

హైదరాబాద్, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు1:

తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో 3500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని ఉద్ఘాటించారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కూడా 3500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు మంత్రి పొన్నం ప్రభాకర్. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని వారు దరఖాస్తు చేసుకుంటే పేద వారికి పార్టీలకు అతీతంగా ఇస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.(శుక్రవారం ఆగస్టు1) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు.

# శ్రీకృష్ణ భగవానుడు యాదవుల కులదైవం

**- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**

**మీర్ పేట్ నేటి ఫోకస్ న్యూస్:**

శ్రీకృష్ణ భగవానుడిని యాదవ సోదరులు కులదైవంగా భావిస్తారని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మంత్రాల చెరువు ప్రాంగణంలో కామధేను సహిత శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహ ఏర్పాటుకు ఆమె స్థలం కేటాయించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు జెనిగే జంగయ్య యాదవ్, బచ్చనబోయిన కాశి రామ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ మరికొందరు యాదవ మిత్రుల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనగర్ కాలనీలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి యాదవ కండువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉండి మంత్రాల చెరువు ప్రాంగణంలో కేటాయించిన



స్థలంలో కామధేను సహిత శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అన్ని కులాలకు సంబంధించిన విగ్రహాలు చందన చెరువు ప్రాంగణంలో ప్రతిష్టించడం జరిగిందని అదే స్ఫూర్తితో యాదవులు సాధ్యమైన త్వరగా 9 అడుగుల రాతిపై విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. కార్యక్రమంలో గోపి యాదవ్ నగేష్ యాదవ్ శ్రీశైలం యాదవ్ సింగ్ నర్సింగ్ రావు యాదవ్ యాదగిరి యాదవ్ నరసింహ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ మల్లేష్ యాదవ్ మెట్టు సుదీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ అంకిత భావంతో పనిచేసి వృత్తికి వన్నెతెచ్చారు

**-శేష జీవితం కాదు విశేషమైన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేయాలి**

**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు యాపర్ల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ ఉపాధ్యాయ వృత్తికి అంకిత భావంతో పనిచేసే వృత్తికే వన్నె తెచ్చారని మాజీ



మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో ఆయన పదవీ విరమణ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి లు హాజరై ఆయనకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ పలుస శంకర్ గౌడ్ పదవీ విరమణ పొందినప్పటికీ శేష జీవితాన్ని విశేషమైన సమాజ సేవకు అంకితం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గట్టు యాదవ్ వామన్ గౌడ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సాయం

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు తెలుగు జంగం నాగన్న సతిమణి రాములమ్మ శుక్రవారం తెల్లవారు జామున గుండెనొప్పితో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా మేఘన్న ఆత్మీయ భరోసా ద్వారా రూ 5000 తన పి ఆర్ ఓ గోపాల్ ద్వారా మృతురాలి భర్త నాగన్నకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణయ్య, తిరుపతి, నిరంజన్, టైలర్ కుర్మయ్య, మాజీ ఎంపిటిసి బాలప్ప, సైదులు, డి కృష్ణయ్య, వెంకయ్య, రాములు, పెద్దమందడి నాగభూషణం, బుద్ధారం శేఖర్, నిలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ జర్నలిస్టుకు పరామర్శ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ సిద్ధిక్ ను టీయూడబ్ల్యూజే 143 సంఘం జర్నలిస్టులు పరామర్శించారు. కిడ్నీ సంబంధిత జబ్బుతో బాధపడుతూ మహబూబ్నగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం చిట్యాల డబల్ బెడ్ రూమ్ కాలనీలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను సంఘం నేతలు శుక్రవారం సాయంత్రం పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బక్షి శ్రీధర్ రావు, రాష్ట్ర కార్యదర్శి మోడాల చంద్రశేఖర్, నరసింహారెడ్డి, శ్రీనివాస యాదవ్, గోర్ల రాజు, సుంకరి రమేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్ బిల్డింగ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

## ఈనెల 11న ఆర్థిక శాఖ మంత్రి చేతుల మీదుగా భవన ప్రారంభం





ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్ (ఫోకస్ న్యూస్) ఆగస్టు 01:

అచ్చంపేట పట్టణంలోని అన్ని రంగులతో





నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనం లో జరుగుతున్న పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శుక్రవారం పరిశీలించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న పనులను త్వరి త్వరగా దిగా పూర్తి చేయాలన్నారు. ఈనెల 11వ తేదీన రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా మున్సిపల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇది గమనించి అధికారులు ప్రజాప్రతినిధులు పనులను ఏకవంతం చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ మురళి, మున్సిపల్ శాఖ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పాత పెన్షన్ పునరుద్ధరించండి డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత

### - టి ఎస్ సి పి ఎస్ ఈ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్ (నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి ఆగస్టు 1 :

కల్వకుర్తి తాసిల్దార్ కార్యాలయంలో ఆగస్టు ఒకటి రోష్ మార్చ్ లో భాగంగా నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే కార్యక్రమంలో భాగంగా జిల్లా డివిజన్ కేంద్రాల్లో కూడా ఆర్డిఓ కలెక్టర్ ఎమ్మార్వోలకు వినతి పత్రం ఇచ్చేటువంటి కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తిలో డిప్యూటీ తాసిల్దార్ అనిత మరియు రాఘవేందర్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. కల్వకుర్తి టీఎన్జీవో భవన్లో జరిగినటువంటి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ తీసుకొచ్చి ఉద్యోగులకు భరోసా లేకుండా చేసినటువంటి సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులకు దీని వల్ల కలిగేటువంటి నష్టాన్ని వివరించడం జరిగింది. అదేవిధంగా ఈరోజు నుంచి నవంబర్ 25 చలో ఢిల్లీ కార్యక్రమం వరకు వివిధ కార్యక్రమా లు పాత పెన్షన్ పునరుద్ధరణ కొరకు చేస్తున్నామని అని తెలిపారు.ఆగస్టు 23 వరకు ప్రభుత్వము ఇచ్చిన మాట ప్రకారం దీనిపై నిర్ణయం తీసుకోవాలని పోతే రానున్న రోజులు ఈ కార్యక్రమాలు ఇంకా తీవ్రతరం చేయడం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి లక్ష్మి నరసింహారావు జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు సైదులు డివిజన్ అధ్యక్షులు రాజేందర్ వివిధ మండలాల బాద్యులు ఫిరోజ్ ప్రశాంత్ రాములు సందీప్ ప్రకాష్ స్వామి మల్లేష్ సత్యనారాయణ రవీందర్ దినేష్ వెంకటయ్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా సర్జికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఆగస్టు 1

అచ్చంపేట నియోజకవర్గం పరిసర ప్రాంత ప్రజలకు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రకటన ద్వారా ముఖ్య సందేశం తెలియజేయడం జరిగినది. అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో నియోజకవర్గం లో ఎప్పటికీ రెండు మెగా సర్జికల్ క్యాంపును నిర్వహించి అనేకమంది ఆరోగ్య చికిత్స మరియు ఆపరేషన్లు చేయడం జరిగినది. అదేవిధంగా మళ్లీ ఉచిత మూడవ మెగా సర్జికల్ క్యాంపును ఆగస్టు 10వ తారీఖు నాడు ప్రారంభిస్తున్నట్లు తెలియజేయడం జరిగినది. ఈ సర్జికల్ క్యాంపులో చేయించుకునే వాళ్లు పదో తారీకు వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగినది. అదేవిధంగా మూడవ మెగా సర్జికల్ క్యాంపు ఆగస్టు 6న నిర్వహిస్తున్నట్లు గతంలో ప్రకటించడం జరిగినది. కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల ఆగస్టు 10 కి వాయిదా వేసినట్టు తెలియజేయడం జరిగినది.

